**Chinna Jiyyar Swamiji : Spritual Guru**



అమెరికా దేశంలో కూడా మీరు ఆంధ్ర జాతీయ సంస్కృతీ జ్యోతులు వెలిగించి కాంతులు వెదజల్లుతునందుకు మాకు చాలా సంతోషంగా వున్నది. చక్కని కార్యక్రమం చేస్తున్నారని మీరు తెలియజేయడం వల్ల మాకు తృప్తిగా వున్నది. ఇది మన తెలుగు కళాసమితి అభివృద్ధికి పోషకం. విదేశాల్లో మీరుంటున్నా మన ఆచార సంప్రదాయాలను ఆచరిస్తూ మన సంస్కృతీ ఔన్నత్యాన్ని చాటుతున్నారు. ముదావహామైన విషయం. ఇలానే మీరు మన తెలుగు జాతి గౌరవం పెంచే ఇలాంటి మంచి కార్యక్రమాలను మరింత బాగా, మరిన్నిగా చేసుకోవాలని అనేక అనేక మంగళాశాసనాలు చేస్తున్నాం. మంగళాశాసనములతో

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్‌స్వామి.

**Sri Suresh Reddy : Honorable Speaker A.P.Assembly**



విదేశాలలో మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్నది అక్కడి సాంస్కృతిక సంఘాలే. వివిధ సంఘాలు నిర్వహిస్తున్న ఆ కార్యక్రమాలు మన ప్రవాసాంధ్రులకు ఒక ఆటవిడుపు. సాటి తెలుగు సోదరులందరినీ కలుసుకోవడానికి, మనలోని ఐకమత్యాన్ని చాటుకోవడానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఒక వారధిలా ఉపయోగపడుతున్నాయి. తాజా (TAJA) తెలుగు సమితి నిర్వహిస్తున్న హాస్యవల్లరి కార్యక్రమం విజయవంతం కావాలని, భవిష్యత్తులో ఇటువంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటూ...

**Sri Rosaiah : Finance Minister**



తాజా (TAJA) తెలుగు సమితి వారు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిసి చాలా సంతోషిస్తున్నాను, వృత్తి, వ్యాపారాల నిమిత్తం విదేశాలకు వెళ్ళినప్పటికీ వారికి లభించే కొద్దిపాటి తీరిక సమయాలలో కూడా, మన భాషా సంస్కృతుల పట్ల తాజా (TAJA) తెలుగు సమితి చూపుతున్న ఉత్సాహం ఆనందాన్ని కలిగిస్తోంది, వారి కృషి అభినందనీయం. వారికార్యక్రమాలు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. కార్యక్రమాలకు హాజరవుతున్న తెలుగు మిత్రులందరికీ శుభాకాంక్షలు అందజేస్తున్నాను.

**Mulugu Ramalingeswara prasad : Renowned Astrologor**



తాజా (TAJA) తెలుగు సమితి కార్యవర్గానికి, సభ్యులకు శుభాకాంక్షలు. సమితి నిర్వహిస్తున్న హాస్యవల్లరి కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటున్నారు. ఎంతో ఉన్నతమైన తెలుగు సంప్రదాయాలకు తెలుగు ప్రజలు దూరం కారాదని, దైవం మీద భక్తి విశ్వాసాలతో మెలగాలని కోరుకుంటూ...

**E.V.V.Satyanarayana : Reputed Telugu Director**



ఏ దేశం వెళ్ళినా కన్నతల్లిని మర్చిపోనట్టే మన ప్రవాసాంధ్రులు మన భాషను, సంస్కృతిని, సినిమారంగాన్ని మరిచిపోవడం లేదు. సినీ కళాకారులతో, సినిమా రంగంతోనూ విదేశాలలోని వారు ఏర్పరచుకుంటున్న సత్సంబంధాలు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తూ.. కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తాజా (TAJA) వారికి నా శుభాకాంక్షలు

**Gummadi Venkateswara Rao : Veteran Telugu Actor**



విదేశాలలో ఉన్న ప్రవాసాంధ్రులతో సినీ పరిశ్రమకు విడదీయరాని బంధం ఏర్పడుతున్నది. ప్రవాసాంధ్రులు సినీనిర్మాణరంగంలోకి రావడం, వారి సాంస్కృతిక కార్యక్రమాలలో సినీనటులు పాల్గోవడం ద్వారా ఈ బంధం పటిష్టం అవుతోంది. ఈ అనుబంధం ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ జాక్సన్‌విల్ అసోసియేషన్ నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమం జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ..

**Dr.Manthena Satyannarayana Raju : Famous Naturopath**



తాజా (TAJA) తెలుగు సమితి కార్యవర్గానికి, సభ్యులకు శుభాకాంక్షలు. సమితి నిర్వహిస్తున్న హాస్యవల్లరి కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటున్నాను. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు మహోన్నతమైనవి. స్వదేశానికి దూరంగా ఉన్న తెలుగువారందరూ ఈ సంస్కృతిని కాపాడుతూ, మన పూర్వీకులు చూపిన మార్గంలో నడవాలని సూచిస్తున్నాను.

**Sri Mallik : Chief Editor ( Teluguone.com )**



తాజా (TAJA) తెలుగు సమితి సభ్యులకు హాస్యవల్లరి కార్యక్రమానికి విచ్చేసిన ప్రేక్షకులందరికి దసరా శుభాకాంక్షలు. ప్రవాసాంధ్రులు మన సంస్కృతి సాంప్రదాయాలను మరచిపోకుండా ఇలా ప్రతి పండుగను ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగువారికంటే సంప్రదాయబద్ధంగా జరుపుకోవటం ఎంతో సంతోషించదగ్గ విషయం. మీరు నిర్వహిస్తున్న హాస్యవల్లరి కార్యక్రమం ఘనవిజయం సాధించాలని కోరుకుంటూ మరోక్కసారి అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ

**Thanks to** తెలుగువన్.కామ్

***For forwarding these valuable messages to the members of TAJA***